# కల్పఫలం

డా॥ జి. ఉషాలావణ్య



[illegible] పచ్చనైన అడవిలాంటి కుగ్రామాన్ని దాటుకుంటూ పరుగెత్తోంది రైలు. ప్రకృతి ఒడిలో ఒదిగిపోయినట్లున్న పూరిళ్ళు. పూలదండకు చుట్టుకున్న పచ్చీలా సన్నటి కాలిబాటలు వెన్నెల నీడల్లోంచి దాటుకు పోతున్నాయి. చెట్ల గుబుర్ల లోంచి జల్లెడ పట్టినట్టు జారి పడే పిండి వెన్నెల వెలుగుల్లో ప్రశాంతంగా విశ్రమించిన ట్లుగా అనిపించే నీటి మడు గులూ అలా లేచి వచ్చినట్టే వచ్చి అంతలోనే కనుమరు గవుతున్నాయి. ఆకాశ మంతా పండుగ చేసుకుం టున్నట్టు వింత వెలు గులు. తొంగి తొంగి చూసినా చంద్రుడి జాడే ఎటూ లేదు.

నిన్న కురిసిన వాన జల్లుకు తడిసి తడిసి ముద్దయిన పల్లెసీమ పచ్చనైన కలనేత వస్త్రాన్ని ఆరేసి తీగంచు పూల చీర కట్టబెట్టు కున్నట్లుగా వుంది. వెన్నెల వరదో మరి పూల పరవళ్ళోగాని ఎదలో రగులుకున్న గుబులుకు గుర్తుగా మినుకు మినుకుమంటున్న దీపాలు వాన జాడేదీ! అంటున్నట్టు బిక్కుబిక్కుమంటు న్నాయి.

"ఏమ్మా పడుకోవా?" బెర్త్‌మీద పక్క సర్దుకుని పదు కుంటూ అడిగింది ఎదురుగా కూర్చున్న ఆవిడ.

"ఏదీ చంద్రుడు రాందే!' అనబోయి తమాయించు కుంది అరుణ.

"ఎక్కిన దగ్గర్నుంచి గమనిస్తున్నాను. అలా దిగులుగా దిక్కులుచూస్తూ కూర్చున్నావుగానీ ఒక పండైనా తినకపోతివి."

"ఎక్కడైనా మంచి స్టేషన్లో ఆగు తుందేమోనని చూస్తున్నానండీ" జవా బుగా అంది.

పుస్తకం చేతబట్టుకుని పాటలు వింటూ ఆలోచన లతో ఊహలల్లుకుంటూ ఊహల్లోంచి కలల్లోకి నడుస్తూ ఆ కలల

## దోచిన హృదయం



వెలిగించిన వెన్నెల రాత్రి
దారిలో నడుస్తూ ఒక బొగడచెట్టు
నీడలో
నిన్ను కలిసిన క్షణం
ఓ జ్ఞాపకం,
కాని ఈ రోజు
ఎంతదూరం నీకు నాకు మధ్య
దయచేసి ఒక్కసారి
ఈ సంధ్యా సమయంలో
ఈ ఎర్రని సూర్యబింబం
అస్తమయంలో
ఇంకా నాతో ఆడుకుంటావా ప్రభూ!
నా వూహ సామ్రాజ్యంలో
ఎన్నో రుబాయిలు
నీకర్థం కావా!
నీ కోసం
తేనెలొలికే పూలమాలలు
వందలు వేలు కడుతున్నా
నీ కోసమె యీ గీతాలు
నీవె కదా నా వూపిరి
నా మదిలో కవి స్థానంలో నీవే
నీ చిరునవ్వు, నీ ఓర చూపు
నా హృదయాన్ని దోచుకుంటున్నాయి.

*ఆంగ్లమూలం: ఆచార్య సత్యప్రదానంద*

*తెలుగుసేత : యు.వి.రత్నం*

---

లోకంలో విహరించి విహరించి అలిగి, తనను తాను మరచి విశ్రమించటం అలవాటు. ఏకాంతంలోని ఒంటరితనంతో స్నేహం చేసి, మనసు విప్పి చెప్పుకుంటూ పశ్యంతిలో ప్రశాంతతకు బాటలు అన్వేషించి లక్ష్యం కోసం తనలో తాను, తనతో తాను తర్కించు కుంటూ సుషుప్తి నీడలలో రేపటి వెలుగులకు ఆహ్వానిస్తూ.. ప్చ్!

హేండ్ బ్యాగ్ పై బెర్త్ మీదకి పెట్టి తనూ ఎక్కేందుకు ఆయత్తం అయింది అరుణ.

తనకంటే నిశ్చయంగా చిన్నవయసే. కాస్త భారీ కాయం అంతే. ఆపసోపాలు పోతూ "ప్రయాణాలంటే అంతేనమ్మా యిల్లుండిన ట్టుండదు కదా" అంది కింద బెర్తు యివ్వనం దుకు సంజాయిషీగా.

"పర్లేదు లెండి"

టి.సి.కి ముందే చెప్పింది ఎక్కడైనా కాళీలుంటే చూడమని. 'ఎవరితోనైనా ఎక్స్ ఛేంజ్ చేసుకోండి. కాళీలైతే లేవు' అని వెళ్ళి పోయాడు.

"లేదాంటీ. పది రోజుల ముందే అందరం కలిసి ఎంజాయ్ చెయ్యాలని రిజర్వు చేసుకుని మరీ వచ్చాం. పైకెక్కితే అందరం కబుర్లు చెప్పుకోను కుదరదు" ఆమె కూతుర్లలో పెద్ద దిగా కనిపించే అమ్మాయి అంది.

అదీ నిజమే.

అందుకే గట్టిగా అడగలేదు. అరుణ కూడా మౌనంగా పైకి కాస్త కష్టంగానే అయినా ఎక్కేసింది.

రైలు స్పీడందుకుంది. ఎక్కడా యింతట్లో ఆగేట్టు లేదు.

నిద్ర రాక అలా వెన్నెల్లోకి చూస్తూ అయినా గడుపుదాం అనేగాని నిజంగా ఏమీ కొనే వుద్దే శం లేదు అరుణకు. కింద నుంచి వినిపించే మాటలు నవ్వులు కూడా సద్దుమణిగాయి. ఒక్కొక్కరు నిద్రలోకి జారుకుంటున్నట్టుంది.

లేత నీలిరంగు బెడ్‌లైటు వెల్తురు కూడా వెన్నెలలానే వుంది. అయినా మోచేయి కళ్ళకు అడ్డంగా పెట్టుకుని పడుకుంది. మెల్లటి కుదుపులకు అదోలాంటి మత్తు. లయబద్ధంగా వినిపించే రైలుపట్టాల మోత. ఒకే క్రమంగా వూగుతూ సాగుతూ పదనిసలు పాడుకుంటూ వుండుండి కూత వేసుకుంటూ పరుగులిడే చక్రాల మోత. స్వరకల్పం చేసే గురుబ్రహ్మలు, సంగీతజ్ఞులు ఎవరూ?

'దొంగ! దొంగ! నా సూట్‌కేస్ .. దొంగ!!' ఉలిక్కిపాటుతో లేచింది అరుణ. అదే క్షణం కిందనుంచే అరుపులు అని గ్రహించి కిందికి చూసింది. క్రింద జరుగుతున్న సంఘటనకు ప్రత్యక్ష సాక్షే అయింది.

కింద బెర్త్ మీద అమ్మాయి కిటికీ దగ్గర కూర్చుని వుంది. బలంగా బ్రీఫ్‌కేసుని పట్టుకుని లాగుతోంది. అంతే బలంగా చీకట్లో బైటనుంచి ఎవరో ఆ పెట్టెని లాగేసుకుంటున్నారు. మధ్య బెర్తులో పడుకున్న అమ్మాయి ఛెంగున దిగి మరోపక్క పట్టుకుంది. కనురెప్పపాటు కాలంలో హేండిల్ దొరకబుచ్చుకున్న గ్రిప్‌తో పెట్టెను గుంజేసినట్టుగా లాగేసుకున్నాడు. ఆ అమ్మాయిలు కేకలు పెడుతూనే వున్నారు.

ఎవరో లైట్లు వేశారు. బయట నుంచి అరుపులు "ఏమయింది ఏమయింది.. తలుపు తెరవండి" అని.

తలుపు ఎవరో తెరిచారు.

పల్లె మేల్కొన్నట్టుంది. ఆవుల అంబాలు పక్షుల కిలకిలారావాలు అయితే లేవుగానీ. హడావుడీ కలవరపు అరుపులూ ఆవేశంతో కూడిన అమ్మాయిల మాటలు అన్నీ కలగా పుల గం అయిపోయాయి.

అరుణ కూడా కిందికి దిగింది. ట్రెయిన్ నెమ్మదిగా ఆగిపోయింది.

"దొంగా? ఎక్కడ? ఏం తీశాడు?" లాంటి ప్రశ్నల వెల్లువ.

లేటుగా వచ్చిన ఓ ట్రావెలర్ ఒకతను "ఎలా వచ్చాడండీ? తలుపేసుకోలే? కిటికీలు లాక్ చేసుకోవాలి మేడం. ఆడవాళ్ళు ఒక్కళ్ళే వెళ్తున్నారు".

దొంగ సంగతి వదిలేసి సలహాలు గుప్పించేస్తున్నారు.

పెద్దపిల్ల మాత్రం లబోదిబో అంటోంది కళ్ళనీళ్ళు కక్కుకుంటూ. "శలవులు కాగానే పరీక్షలు. అంతా అందులోనే వుంది. పట్టు కోండి ప్లీజ్. నా సూట్‌కేసు తెచ్చివ్వండి."

అయిదు నిముషాలు గడిచాక టి.సి.తో బాటు నల్లటి ఓవర్ కోట్ వేసుకున్న మరో వ్యక్తి ఎవరో వచ్చాడు. అందర్నీ ప్రశాంతంగా వుండమన్నట్లు సైగ చేస్తూ కూల్‌గా అడిగాడు. "టిక్కెట్లు చూపించండి"

ఒక్కొక్కరి టిక్కెట్టు చూస్తూ "మిగతావాళ్ళు కాస్త బయట వుండండి సార్" కాబిన్ నుంచి మిగతా వాళ్ళని దూరంగా పంపించి, విచారణ మొదలు పెట్టాడు.

"సో హైదరాబాదు నుంచి వస్తున్నారు. ఏం చేస్తారు అక్కడ?"

"చదువుకుంటున్నాం. ప్లీజండీ ముందాడు సూట్ కేస్ ఎటు పట్టుకుపోయాడో చూడండి. నా పుస్తకాలు క్లాస్ నోట్సంతా అందులోనే వుంది" వెక్కిళ్ళ మధ్య అంది.

"చూస్తాం. చూస్తాం. ధైర్యంగా వుండండి. ఎక్కడి వరకు వెళ్ళాలి" టిక్కెట్టు పరిశీలనగా చూస్తూ అన్నాడు.

పెద్దావిడ కల్పించుకుని జవాబు చెప్పింది "మా పెద్దది ఎం.బీ.ఏ. రెండోది బి.కాం. ఆ పిల్లలు వాళ్ళ ఫ్రెండ్సు. మా చెల్లెలి దగ్గర హైదరాబాదులో వుంచి చదివిస్తున్నాను. అరక్కోణం దిగాలి. శలవులంటే నేనే వచ్చి తీసుకుని వెళ్తున్నాను"

"ఏం వున్నాయందులో?"

"నా పుస్తకాలన్నీ అందులోనే వున్నాయి. వారం పోతే పరీక్షలు. శలవుల్లో ప్రిపేర్ అవుదామని వెంట తెచ్చుకున్నాను. ఏంచేస్తారో ఎలా చేస్తారో నాకు తెలీదు. నాకు నా సూట్‌కేస్ కావాలి" మొండిగా తిరగబడి ఏడుస్తూ అంటోంది ఆ అమ్మాయి.

"ఎలా తీశాడు?"

"మూసున్న కిటికీలు ఎలా తెరిచాడోనండీ. ఎంత బలంగా పట్టుకున్నా వదలకుండా లాగేసుకున్నాడు. చరచరా ఒక్క చేత్తోనే ఎలా తప్పించుకున్నాడో"

"బాగా అలవాటుపడినవాళ్ళే అయుంటారైలెండి. కిటికీ లాక్ చేయలేదా?"

"మూసే వున్నాయి. అక్కడ మా మమ్మీ పడుకుంది. మేం అందరం యిక్కడే కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ వున్నాం. అంటీ (అరుణ వైపు చూపించి) కింద పడుకుంటానన్నారు. ఇచ్చినా బావుండేది" కళ్ళలో నీళ్ళు వచ్చేశాయి.

"బాధపడకండి. రికవర్ అవ్వొచ్చు. పుస్తకాలేం చేసుకుంటాడు? చూసి ఎటో పడేసి వెళ్తాడు" నచ్చచెబుతూ అన్నాడు.

"ఎప్పుడండీ పట్టుకునేది?" ఒక్కసారి పెద్దగా అరిచినట్టే అడిగింది. "అప్పటినుంచి కేకలేస్తున్నాం. ఒక్కడూ రాలేదు. లేడీస్ క్యాబిన్‌కు సెక్యూరిటీ వుండాలి. అడవి దార్లయితే ప్రతి బోగీకీ ఏర్పాటు చేస్తాం అన్నారు. ఏరీ వాళ్ళంతా? వాళ్ళమీద ఏం యాక్షన్ తీసుకుంటున్నారు? నాకు తెలియదు. నాకు నా పుస్తకాలు తెచ్చిపెట్టండి అంతే" మొండితనంతో కోపం నిస్సహాయత నిండిన స్వరం తీవ్ర స్థాయిలో ధ్వనించింది.

"ప్లీజ్ కంట్రోల్ యువర్‌సెల్ఫ్ మేడమ్" పక్కన ఓవర్ కోటు తొడుక్కున్న తను కల్పించుకుని "నేను ఆర్పీయఫ్ మనిషినే. వి విల్ టేక్ నెససరీ యాక్షన్. దయచేసి రిపోర్టు రాసివ్వండి"

పేపరు పెన్ను ఆమె ముందుంచాడు.

"ఎవరికి రాయాలి?" అంతవరకూ తీవ్ర స్థాయిలో మాట్లాడుతున్నదల్లా భయంగా అడిగింది.

టి.సి. పేపరు తన చేతిలోకి తీసుకుంటూ, "నేను తయారుచేస్తాను. చదివి సంతకం పెట్టండి చాలు" అన్నాడు. ఒక్కొక్కటిగా వివరాలడుగుతూ రిపోర్టు రాస్తూ రాస్తూ అనుమానం వచ్చినట్టు ఆగి, "ఇంతకీ చైయిన్ ఎవరు లాగారు?" అనడిగాడు.

ఒక్క క్షణం నిశ్శబ్దం. బిత్తరపోయినట్టుయి మొహమొహాలు చూసుకున్నారు.

"ఏమో భయంతో ఎవరం లాగామో తెలియదు" ఏం చెప్తే ఏమవుతుందో అన్న భయం స్పష్టంగా కనిపిస్తోంది ఆమె కళ్ళల్లో.

"పర్వాలేదు. లాగకుండా వుంటే పక్క స్టేషన్లో ఆపి తనకీ చేయటం కుదిరేది. రన్నింగ్ ట్రైన్‌లో అయితే ఎటూ తప్పించుకునే చాన్స్ వుండదు. ఇప్పుడు ట్రైన్ ఆగ్గానే ఎటో దిగేసి వెళ్ళిపోయుంటాడు. అడవి దార్లో పల్లెలు వుండటం, చీకటి. అన్నీ తప్పించుకోటానికి అనువుగా అయ్యాయి. పెట్టె వెంటేసుకుని వెళ్ళకపోయి వుండొచ్చు. ఈ అడవిలో ఎక్కడని వెతుకుతాం?"

ఈసారి బావురుమనేసిందా అమ్మాయి. "పరీక్షలెలా రాయాలి? నోట్సులు ఎవరూ యివ్వరు పరీక్ష రోజుల్లో" వెక్కిళ్ళు పెడుతూ అంది.

"లేదు లెండి. మా స్క్వాడ్‌ని పంపి వెతికిస్తాం. ఫార్మాలిటీస్ ముగించుకోవాలి కదా ముందుగా" సంతకం పెట్టించుకుని లేచి నిలబడ్డారు యిద్దరూ. "కిటికీలు మూసుకుని పడుకోండి. ఏం భయం లేదు"

"ఇంకేం పడుకుంటాం? పాపం ఆవిడకి యిచ్చినా బాగుండేది. ఇలా జరిగేది కాదేమో!" పెద్దావిడ దిగులుగా అంది. ఆ అమ్మాయి ఏడుపుకైతే అంతే లేదు.

అరుణకు నిజంగానే ఎలా ఓదార్చాలో ఎలా నచ్చచెప్పాలో అర్థం కాలేదు.

"రిపోర్టు యిచ్చారు కదా దొరుకుతాయి లెండి" అంది.

మాట వరసకైతే అన్నదిగానీ అది అంత త్వరగా జరిగే పనేనా? చైను లాగబట్టి ఆ మాత్రం రిపోర్టయినా రాయించుకుని వెళ్ళారు. లేదంటే అదీ జరిగేది కాదు. రిపోర్టు యివ్వడానికే అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చుండేది. అదే వాళ్ళు తమలో తాము తర్కించుకుంటున్నారు. 'అంతా ఖర్మ' తేల్చేసింది పెద్దావిడ. కానీ, అనసూయ ఆలోచిస్తోంది. నిజంగా వాళ్ళన్నట్టు తనే కింద బెర్త్‌లో పడుకుని వుంటే? హేండ్ బ్యాగులో భద్రంగా పెట్టుకున్న బంగారు వస్తువులు, డబ్బు... తల బలంగా విదుల్చుకుంది.

అంతా తల రాతేనా? అదేగా ఖర్మ అంటే. కర్మను నియంత్రించే శక్తి ఏదీ లేదా? ఉందనే కదా?

కర్మను ఆచరించే వరకేనా మనిషికి స్వతంత్రం వుండేది? ఆ కర్మకు కారణభూతమయ్యే పరిస్థితులపైన ఎటువంటి అధికారం లేదు. పరిస్థితులను బట్టి కర్మ, కర్మను బట్టి ఫలితం అనుకుంటే ఏదో ఒక ఫలితాన్ని ఆశించే కదా ఎవరైనా ఏ పనైనా చేసేసది? అది గృహిణి గాని, ఒక ఉద్యోగిగాని, ఒక విద్యార్థిగానీ లేదా కడకు దొంగైనా కానీ ఫలితం ఆశించకపోతే అతడు మనిషెలా అవుతాడు? మహనీయుడవుతాడుగాని.

మరి 'చెరపకుమా చెడేవు' అన్న నానుడికి వున్న అర్థం ఏమిటి? ఏ అనుభవంతో చెప్పిన తీర్పు. పరిస్థితుల ఒత్తిడిలో.. తనకు కావాలనుకున్నదాన్ని పొందాలని ప్రయత్నించడం పురుష ప్రయత్నమే అవుతుందిగా మరి! ☆

## అంతకు మించే....!

'జూలీ' సినిమాతో కుర్రకారు హృదాయలను జార్చేసిన నేహా ధూపియా ఇప్పుడు అంతకన్నా విజృంభించి నటిస్తున్నట్లు బోగట్టా! 'శీశా'లో పూల బికినీలు, బ్రాలతో సరికొత్తగా కనిపించబోతున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది. చూపేదంతా 'జూలీ'లోనే చూపితే ఇంక కొత్తగా ఆమె చూపించేదేముందంటూ' ఆమె వ్యతిరేకులు పెదవులు విరుస్తున్నారు.

